# ప్రభుత్వవ కళాశాల(పురుషులు) గజ్వేల్

## మన ఊరు మన చరిత్ర






## గ్రామం పేరు: రామచంద్రపురం,

**మండలం బచ్చన్నపేట,**జిల్లా జనగామ, ఉమ్మడి జిల్లా వరంగల్ .

మన ఊరు మన చరిత్ర అంశంలో నేను తీసుకున్న గ్రామం మా **గ్రామం**

## రామచంద్రాపురం .

రామచంద్రపురం ఒక పల్లెటూరు ఆ గ్రామస్తులకు ఏమి కావాల్సి వచ్చినా గ్రామానికి దగ్గర ఉన్న టౌన్ కి వెళ్తారు ఆ టౌన్ గ్రామ మండలం బచ్చన్నపేట .

రామచంద్రపురం అనే గ్రామం పూర్వకాలంలో ప్రక్కన ఉన్న గ్రామం కొన్నేలో భాగంగా ఉండేది కొన్ని

సంవత్సరాల తర్వాత వ్యవసాయ బాయిల దగ్గరికి వెళ్లడానికి రావడానికి చాలా ఇబ్బంది పడేవారు అలా కొన్ని ఏళ్లు జీవనం కొనసాగించారు ప్రజలు తర్వాత 1800 - 1900 సంవత్సరాల మధ్య కాలంలో వారు ఒక గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్నారు .అది గ్రామస్తుల వ్యవసాయ బాయి లకు దగ్గరగా అది గంగాపురం అనే గ్రామానికి దగ్గరగా ఉంటుంది .ఆ ప్రదేశంలో గుడిసెలు వేసుకొని నివసించేవారు .అక్కడ ప్రజలు కొన్ని ప్రత్యేకమైన దేవస్థానాలను నిర్మించుకున్నారు.

ఆ తర్వాత 1900 నుండి 1930-40 సంవత్సరాల మధ్య కాలంలో దొరల రజాకారుల పాలన జరగడం జరిగింది అప్పుడు దొరలు గ్రామస్తులకు ప్రస్తుతం ఉత్తరం దిక్కు ఉన్న గ్రామస్తులకు దక్షిణం దిక్కు వ్యవసాయం చేసుకోవడానికి భూమి ఇవ్వడం వల్ల గ్రామస్తులు ఉత్తరం నుండి దక్షిణం దిక్కు రావడం జరిగింది ఆ కాలంలో దొరల పాలన బాగా జరిగేది వారికి అనుకూలంగా ఉండడం కోసం గ్రామస్తులని వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు అలా రామచంద్రపురం అనే గ్రామం ఏర్పడడం జరిగింది అందరూ ప్రజలు అక్కడే వారికి దొరలు ఇచ్చిన నివాస స్థలంలోనే గుడిసెలు వేసుకోవడం జరిగింది క్రమక్రమంగా నాగరికత పెరిగినా కొద్ది 1930 - 40 సంవత్సరాల మధ్య కాలంలో ప్రజలు వారికి నచ్చిన విధంగా గృహ నువ్వు నిర్మించుకోవడం జరిగింది .

ఆ తర్వాత 1950 - 60 మధ్యకాలంలో దొరలు ఇచ్చిన సాగు భూమి దున్నే వారికే పరిమితం జరిగింది గ్రామానికి ఒక ప్రత్యేకత గ్రామపంచాయతీ ఏర్పడింది అలాగే ప్రజల చే చేత పరిపాలించే ప్రజాస్వామ్యం ఏర్పడింది అప్పటినుండి దోపిడీలు దౌర్జన్యాలు దొరల నిజాముల అక్రమాలకులు,గులాంగిరులు అన్ని గ్రామంలో నిషేధించబడ్డాయి.

గ్రామం ఉమ్మడి ఆంధ్ర మరియు తెలంగాణ ఉన్నప్పుడు వరంగల్ జిల్లాకు చెందింది ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన క్రమంలో కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేశాక గ్రామం జనగామ జిల్లాకు సమీపంలో ఉండటం వల్ల గ్రామం జనగామ జిల్లాకు చెందింది .

జనగామ జిల్లాలో 12 మండలాలు ఉన్నాయ.




1.జనగాం, 2.లింగాల ఘన్పూర్, 3.బచ్చన్నపేట, 4.దేవరుప్పుల, 5.నర్మేట, 6.తరిగొప్పుల, 7.స్టేషన్ ఘన్పూర్, 8.చిల్పూర్, 9.జాఫర్గడ్, 10.రఘునాథపల్లి, 11.పాలకుర్తి,12.కొడకండ్ల .

బచ్చన్నపేట మండలంలో 23 గ్రామాలు ఉన్నాయి .

పర్వతం పైన కొన్ని బావులు ఉండటం జరిగింది వాటికి ప్రత్యేకమైన పేర్లు ఉన్నాయి ,

1.గుడ్డెలుగులా బావి. 2. జింకల బావి ,

ఆ జంతువుల వచ్చి ఆ బావులలో నీరు త్రాగడం ద్వారా ఆ పేర్లు వచ్చాయి .

అలాగే ఇంకొక బావి ఉంటుంది దాని పేరు సూర్యుడు చూడని బావి. ఎందుకు అలా అంటారు అంటే ఆ బావిలో సూర్య కిరణాలు పడవు కాబట్టి దానిని సూర్యుడు చూడని భావి అని అంటారు.

అందులో నీరు ప్రజలు ఔషధంలా ఉపయోగించుకుంటారు.

పంట పొలాలకు ఎటువంటి రోగాలు వచ్చిన .అలానే పశువులకు ఎలాంటి రోగాలు వచ్చిన ఆ నీరు వాడడం ద్వారా అంతా

బాగవుతుంది అని ప్రజలు నమ్ముతారు.

గ్రామంలో ఇప్పటికీ చేరుతుల వారు వారి వృత్తులు చేసి గ్రామానికి సహాయపడుతారు ,

1.వడ్రంగి - వడ్ల పని చేస్తారు,

2. మంగలి - శౌరాలు చేస్తారు,

3. చేగీతకార్మికులు - కల్లు గీస్తారు,

4. వడ్డరి - రౌతు కొడుతారు,

5.కుమ్మరి- కుండలు తయారు చేస్తారు,

6. కమ్మరి - కత్తులు గొడ్డళ్లు చేస్తారు,

7. పద్మశాలి - వస్త్రాలు తయారుచేస్తారు ,

8.చాకలి - బట్టలు పిండడం ఇస్త్రీ చేయడం .

ఇలా అన్ని కులాల వారు వారి వృత్తిని గ్రామానికి సేవల

అందిస్తారు .

ఇది రామచంద్రాపురం అనే గ్రామ చరిత్ర అక్కడి జీవన విధానం వివిధ వృత్తులు వివిధ సౌకర్యాలు అన్ని ఇలా వివరించడం జరిగింది.

## "*పల్లె మీద ఒక కవిత *"

నా పల్లె అందమైన మల్లె!

నా పల్లెలో ఉదయించే సూర్యుడు ప్రకాశవంతమైన దేవుడు,

నా పల్లెలోని అందాలు రంగురంగు హరివిల్లు యొక్క చిత్రాలు,

నా పల్లెలోని పనులు అలుపెరుగని సముద్రపు అలలు,

నా పల్లె ప్రకృతిలోని శబ్దాలు కోటి రత్నాల రాగాలు,

నా పల్లె అందమైన మల్లె .....!

**Name of the student** :Vanaparthi Anvesh

**Ht.No**: 6019-21-129-028

**Group**: BA(HEP) 2nd Year